


శనివారం 21 జూన్ 2025 పేజీలు : 10

# ఆదేశాలున్నా ఆటకెక్కిన చర్యలు

పై అధికారుల ఆదేశాలను పట్టించుకోరేం

అక్రమా నిర్మాణ ల కూల్చివేతకు ఆదేశాలు ఉన్న అమలు చేయని గ్రామస్థాయి అధికారి.

ఇంద్రేశంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై గ్రామ పంచాయతీ అధికారి అలసత్వ ధోరణి.

కోర్టుకు వెళ్లి స్టే లు తెచ్చుకోండి అంటూ బిల్డర్ ల కు ఉచిత సలహాలు



ఇంద్రేశం గ్రామ పంచాయతీ పరిధి లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు జారీ చేసినప్పటికీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుభాష్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.


# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధ్యం



- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.
- విత్తన ,వ్యాపార లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి
- విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

# మల్లన్న, కొండపాచమ్మ సాగర్ భూ నిర్వాసితులలకు అర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలి

జిల్లా ఇన్ చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్ విన్నపం



# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య

- 78 మంది దరఖాస్తుల స్వీకరణ
- లక్కీ డ్రా ద్వారా 49 మంది ఎంపిక
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అవకాశాలు మెండుగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా 2025-26 సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద గిరిజన విద్యార్థులకు 03,05,08, తరగతులు యందు ప్రవేశాల కొరకు కలెక్టరేట్ కార్యాల యంలో అదనపు కలెక్టర్ నగేష్,



# సిపిఐ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

చాడ వెంకటరెడ్డి

**కోహెడ, జూన్ 20 (ప్రజా జ్యోతి):** సిపిఐ పార్టీ నిర్మాణ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కూడా సైనికుల్లా పని చేయాలని, ప్రజలతో అనుబంధాన్ని పెంచుకోవాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు కోహెడ మండల కేంద్రంలో జరిగిన సిపిఐ 14వ కోహెడ మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.స్వాతంత్ర్య పోరాటం నుండి మార్క్సిజం సిద్ధాంతాలను పాటిస్తూ సామాజిక సమానత్వం, దోపిడి లేని సమాజ నిర్మాణం కోసం పనిచేసిన మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐనే అని గుర్తు చేస్తూ, వంద సంవత్సరాల చరిత్రను మోస్తున్న పార్టీగా ఇది ప్రజల హక్కుల సాధనలో నిబద్ధంగా ఉందన్నారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం కార్మిక, కర్షక వర్గాలను ద్రోహిస్తున్నదని, ప్రజలకు హామీలను విస్మరించి కేవలం కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఇండిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, రైతు ఋణ మాఫీ వంటి అంశాల్లో అలసత్వం కనిపిస్తున్నదని, వెంటనే అమలు చేయకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ భూమి కోసం, శ్రామిక వర్గాల విముక్తి కోసం సిపిఐ చేసిన



పోరాటాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. ప్రజా సమస్యలపై అలుపెరగని ఉద్యమాలు చేయాలన్నదే పార్టీ ధ్యేయమని, రాబోయే స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కోహెడ మండల నూతన కార్యదర్శిగా వేల్పుల శ్రీనివాస్ను మరియు 21 మంది మండల కౌన్సిల్ సభ్యులను ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసుకుంట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముంజ గోపి, జేరిపోతుల జనార్ధన్, బోనగిరి శంకర్, బందారు లక్ష్మణ్, రామచంద్రరెడ్డి, నాయకులు చల్ల సత్తిరెడ్డి, జాగిరి బాలయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు చిట్యాల శేఖర్, వేల్పుల ప్రసన్న కుమార్, మిట్టపల్లి సుధాకర్, అంతయ్య, రామనకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల :** సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని లింగంపేట్ గ్రామంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అన్ని విధాల మందులు జ్వరం, దగ్గు ,సీజనల్ వ్యాధులు సంబంధించి ప్రజలకు అవసరమైన మేరకు అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని,డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు.

## థాయ్‌లాండ్‌లో కొడుకు పెళ్లి.. ఏసీబీ కస్టడీకి నూనె శ్రీధర్..

**హైదరాబాద్ :** కాళేశ్వరం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ను కస్టడీకి తీసుకొని విచారించనున్నారు ఏసీబీ అధికారులు. కరీంనగర్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నటువంటి శ్రీధర్ నివాసం కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు పది రోజుల క్రితం సోదాలు నిర్వహించి రూ.200 కోట్లకు పైగా ఆస్తులను గుర్తించారు. అంతేకాకుండా కుమారుడి వివాహం థాయిలాండ్‌లో చేయగా రిసెప్షన్ హల్దీ ఫంక్షన్స్ రిసార్టుల్లో పలు హోటల్స్ లలో నిర్వహించారు. అధికారులు గుర్తించినటువంటి ఆస్తుల్లో తెల్లాపూర్ లోని విల్లా షేక్పేట్ లో గేటెడ్ కమ్యూనిటీ హాల్లో ఫ్లాట్, అమీర్‌పేట్‌లో కమర్షియల్, కాంప్లెక్స్ కరీంనగర్‌లో మూడు ప్లాట్లు, హైదరాబాద్ వరంగల్ కరీంనగర్లలో మూడు భవనాలు, 16 ఎకరాల భూమి, 19 ఇళ్ల స్థలాలు, రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లను గుర్తించారు. ఈ విధంగా పెద్ద మొత్తంలో ఆస్తులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శ్రీధర్‌ను కస్టడీకి తీసుకొని విచారిస్తే చాలా అంశాలు బయటపడే అవకాశం ఉంటుందని భావించిన అధికారులు ఏసీబీ కోర్టులో ఐదు రోజులపాటు కస్టడీ పిటీషన్ను దాఖలు చేశారు. ఏసీబీ కోర్టు అందుకుగాను ఐదు రోజుల పాటు కస్టడీని అధికారులకు ఇచ్చింది. ఈ రోజు ఉదయం శ్రీధర్ను కస్టడీకి తీసుకొని ఐదు రోజులు పాటు విచారించనున్నారు ఏసీబీ అధికారులు. కాళేశ్వరంలో కీలక బాధ్యతలు చూసినటువంటి నూనె శ్రీధర్ సంవత్సరం పాటు ప్రిన్సిపల్ సెక్రటరీ ట్రాన్స్ఫర్ చేసిన అక్కడే ఉండి పనిచేయడం, అందుకుగాను కాళేశ్వరంలో పనిచేస్తున్న ఈఎంసి అనిల్ ఆదేశాల మేరకే అక్కడ ఉండి పనిచేసినట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే అనిల్‌కు ఎవరు ఆదేశాలు జారీ చేశారు? ప్రిన్సిపల్ సెక్రటరీ ట్రాన్స్ఫర్ చేసినా ఎందుకు అక్కడే పని చేశారు? ఎవరి ఆదేశాల మేరకు ఇదంతా జరిగిందని కోణంలో ఏసీబీ అధికారులు విచారించబోతున్నారు. మరోవైపు బ్యాంకు లాకర్ సైతం కూడా తెరిచి శ్రీధర్ ఆస్తుల చిట్టాను బయటపెట్టే అవకాశం కనిపిస్తోంది.

## ఆడపులిపేరు క్లీంకారా...

**హైదరాబాద్ :** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. మెగా గారాల పట్టి 'క్లీంకార' బర్త్ డే సందర్భంగా హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కులోని పులి పిల్లలను దత్తత తీసుకున్నారు. వాటిలో ఓ ఆడపులికి 'క్లీంకార' పేరు పెట్టారు. ఈ సందర్భంగా టైగర్ ఎన్‌క్లోజర్ వద్ద కూతురు క్లీంకారతో కలిసి దిగిన ఫోటోను ఉపాసన తాజాగా.. తన ఇన్ స్టాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా జూ పార్కు సిబ్బందికి థాంక్స్ చెప్పారు ఉపాసన. జూలోని ఓ ఆడపులికి తన కూతురి పేరు పెట్టినట్లు చెప్పారు. 'ఏడాది క్రితం ఇది కేవలం ఓ చిన్న పులి పిల్ల. కానీ ఈ రోజు ఇది ఒక ఉల్లాసభరితమైన ఆడపులి. దానికి మా కుమార్తె క్లీంకార పేరు పెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఇంతటి ప్రేమాభిమానాలు చూపించిన హైదరాబాద్ జూ సిబ్బందికి థాంక్స్. వన్యప్రాణులు అడవికే సొంతం. అయినా వాటిని సంరక్షించేందుకు మేము సపోర్ట్ చేస్తాం. దయ, ధైర్యం, కరుణతో పెరగడం ఇక్కడ ఉంది.' అంటూ రాసుకొచ్చారు.

**క్లీంకార' బర్త్ డే స్పెషల్**

తన కుమార్తె 'క్లీంకార' రెండో బర్త్ డే సందర్భంగా పాపతో కలిసి జూపార్కుకు వెళ్లిన ఉపాసన.. జూలోని వివిధ జంతువుల ఎన్‌క్లోజర్స్ వీక్షించారు. ఆ తర్వాత జూపార్కులోని పులి పిల్లలను దత్తత తీసుకున్నారు. వాటి పోషణకు అవసరమైన డబ్బులను చెక్కు రూపంలో జూ పార్క్ డైరెక్టర్ డా.సునీల్ హిరేమత్‌ను సంప్రదించి అందజేశారు. శుక్రవారం తమ గారాల పట్టి క్లీంకార బర్త్ డే సందర్భంగా.. జూలోని ఓ ఆడపులికి ఆమె పేరు పెట్టారు. దీంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు ఉపాసన. 2012లో రామ్ చరణ్, ఉపాసన వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. దాదాపు 11 ఏళ్ల తర్వాత వారికి కుమార్తె 'క్లీంకార' పుట్టింది. ఇప్పటివరకూ చిన్నారి ఫేస్ రివీల్ కాకుండా జాగ్రత్త పడ్డారు.

## హుస్నాబాద్ డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



**హుస్నాబాద్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా శుక్రవారం పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఎన్నుకోవడం జరిగింది. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ కోండి సప్త ఋషి,ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రమాదేవి, కోశాధికారిగా డాక్టర్ సందీప్, గౌరవ అధ్యక్షుడు గా డాక్టర్ అక్కు శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా డాక్టర్ తిరుపతి, డాక్టర్ ధర్మ లతో పాటు మొత్తం 15 మంది వైద్యుల బృందం తో కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ అసోసియేషన్ జూలై 2015 డాక్టర్ అసోసియేషన్ ప్రారంభం జరిగిందని ప్రతి రెండు సంవత్సరాలకు కార్యవర్గ మార్పు జరుగుతుందని వివిధ కార్యవర్గ తోపాటు సభ్యులుగా వైద్యులు రాజన్న,శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, విజయలక్ష్మీ, హరిప్రియ, శ్రీనివాస్, సురేష్, సంపత్, వాణి,లు కార్యవర్గంలో సభ్యులని అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్ తెలిపారు.

## విశాఖలో రికార్డుల యోగ

**విశాఖపట్టణం :** చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025కు ఏపీ సర్కార్ శ్రీకారం చుట్టింది. ప్రపంచ రికార్డు సృష్టించేలా సాగరతీరంలో లక్షల మందితో యోగాసనాలు వేయించేందుకు రంగం సిద్ధమవుతోంది. 'యోగా ఫర్ వన్ ఎర్త్-వన్ హెల్త్' నినాదంతో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు చంద్రబాబు. యోగాంధ్రతో రెండు గిన్నిస్ రికార్డుల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో 26 కిలోమీటర్ల పరిధిలో 3 లక్షల 19 వేల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. యోగా మన జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్తులో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ, కోర్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.యోగా వేడుకల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ఒక మ్యాట్, టీషర్టులు ఇవ్వనున్నారు. ఇక యోగాడే నేపథ్యంలో విశాఖలో అణువణువు నిఘా పెట్టారు పోలీసులు. కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతర పర్యవేక్షణ జరుగుతుంది. ప్రధాన వేదిక ఆర్కే బీచ్ రోడ్‌లో అదనపు భద్రత ఏర్పాటు చేశారు. 2వేలకు పైగా సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేశారు. డ్రోన్లు, బాడీ వార్న్ కెమెరాలతో నిఘా పెట్టారు. కీలక రూట్లలో ఐదు కిలోమీటర్ల రేడియేషన్‌లో నో ఫ్లయింగ్ జోన్.. రెడ్ జోన్‌గా డిక్లేర్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పన్నెండు వేల మంది సిబ్బంది సేవలు వినియోగించుకోనున్నారు. మోదీ యోగాసనాలు వేసే వేదికను ఎస్పీజీ తమ ఆధీనంలోకి తీసుకుంది. వేదిక మొత్తం నిఘా నీడలో ఉండే ఏర్పాటుల చేశారు. ఎక్కడైనా చిన్న అనుమానం ఉన్నా.. ట్రాఫిక్ జామ్ అయినా.. కమాన్ కంట్రోల్ నుంచి ఉన్నతాధికారులకు క్షణాల్లో సమాచారం అందేలా ఏర్పాట్లు చేసుకున్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య:కలెక్టర్

78 మంది దరఖాస్తుల స్వీకరణ

లక్కీ డ్రా ద్వారా 49 మంది ఎంపిక

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 20 :** బెస్ట్ అవైలబుల్ పాఠశాలల ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అవకాశాలు మెండుగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా 2025-26 సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద గిరిజన విద్యార్థులకు 03,05,08, తరగతులు యందు ప్రవేశాల కొరకు కలెక్టరేట్ కార్యాల యంలో అదనపు కలెక్టర్ నగేష్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో లక్కీ డ్రా ద్వారా సీట్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాల ప్రవేశాల కొరకు లక్కీ డ్రా ద్వారా విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ చిన్నారులతో లాటరీ తీయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రైవేటు పాఠశాలల్లో నాణ్యమైన విద్య భవిష్యత్తులో ఉన్నత విద్యకు పునాదులు




వేస్తుందని ఎంపికైన విద్యార్థులకు గొప్ప వరంగాపేర్కొన్నారు. మూడో తరగతి యందు 27 మంది దరఖాస్తు చేసుకోగా 25 మంది ఎంపికయ్యారని, ఐదవ తరగతి యందు 38 మంది దరఖాస్తు చేసుకోగా 12 మంది ఎంపికయ్యారని , ఎనిమిదో తరగతి యందు 13 మంది దరఖాస్తు చేసుకోగా 12 మంది విద్యార్థినీ విద్యార్థులను లక్కీ డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేయడ జరిగిందన్నారు .ఈ సందర్భంగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఎంపిక కాని విద్యార్థులు నిరాశ చెంద కుండా కార్పొరేట్ సాయి దీటుగా తుందని , కాబట్టి అందులో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

## శ్రీ మాత ముత్యాలమ్మ ఆశీస్సులతో పంటలు సమృద్ధిగా పండాలి

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే. పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 20:** మెదక్ పట్టణంలోని 26వ వార్డు అజంపూరలో శ్రీమాత ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు ముత్యాలమ్మ వారిని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , తాజా మాజీ కౌన్సిలర్ లు గడ్డమీద. యశోద కృష్ణ గౌడ్, మామిళ్ల. ఆంజనేయులు, కొట్టాల. విశ్వం, ఆర్కే. శ్రీనివాస్, భీమరి. కిషోర్, వంజరి. జయరాజ్, పట్టణ పార్టీ కోకన్వీనర్లు గడ్డమీద కృష్ణ గౌడ్, లింగారెడ్డి,జుబేర్ అహ్మద్, నాయకులు ప్రభు రెడ్డి,కసాపురం. మధు, వేణు, రంజిత్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రమాదానికి గురైన వారికి ఘన నివాళి

ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహ అధ్యక్షులు ప్రభు గౌడ్

**సంగారెడ్డి, జూన్ 19 ,** ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మరియు సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలోకార్యాలయంలో ఈనెల న అహ్మదాబాద్ లో జరిగిన ఘోర ప్రమాదానికి గురైన వారికి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ప్రభు గౌడ్ మాట్లాడుతూ ఈనెల 12న గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ప్రమాదం జరగడం చాలా బాధాకరం వారి ప్రమాదంలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని మరియు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం మరియు విమానాయాన సంస్థలు పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ జిల్లా



అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పటేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి జిల్లా కార్య నిర్వాహకఅధ్యక్షులురాలు నాగరాణి సుధాకర్ గౌడ్, సుదర్శన్ గౌడ్ వినయ్ శ్రీనివాస్ వెంకటేశం పాండు శ్రీశైలం ప్రభు సంగమేశ్వర్ వీరమని లత మంజుల గౌడ్ మానస తదితరులు పాల్గొన్నారు.

## 3,12,879మంది రైతుల ఖాతాలలో రూ. 298.43 కోట్ల రైతు భరోసా నిధులు జమ

జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య




**సంగారెడ్డి , జూన్ 20 ,** ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 3,12,879 మంది రైతుల ఖాతాలలో 298. కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం - 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 373910 మంది రైతులకు రూ. 374 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16 వ ,తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 218180 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 116.32. కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17 వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 74894 మంది రైతుల ఖాతాలలో రూ.128.65 కోట్ల నిధులు, 18, 19, 20 వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 19805 మంది రైతుల ఖాతాలలో రూ. 53.46 కోట్ల నిధులు జమ చేసిందని తెలిపారు ఐదు రోజుల వ్యవధిలోనే మొత్తంగా జిల్లాలో 312879 మంది రైతుల ఖాతాలలో రూ.298.43 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు .

## జిల్లాలో మాదక ద్రవ్యాల ఉనికి లేకుండా చేయడానికి అన్ని శాఖలు కలిసి పనిచేయాలి..

మాదక ద్రవ్యాల నిర్మూలన వారోత్సవాలను విజయవంతం చేయాలి

అదనపు. ఎస్పీ ఎ. సంజీవరావ్

**సంగారెడ్డి ,జూన్ 20 ,** ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారి ఆదేశానుసారం శుక్రవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం అదనపు. ఎస్పీ ఎ. సంజీవరావ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 20-26 జూన్ వరకు వారోత్సవాలను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా కు వ్యతిరేకంగా అన్ని శాఖలు కలిసి పని చేయాలని అన్నారు. విద్యాసంస్థలలో, ఇతర పని ప్రాంతాలలో మాదక ద్రవ్యాల




దుర్వినియోగం, వాటి వలన జరిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు వారం రోజుల పాటు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అన్నీ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆర్.డి.ఓ రవిందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావ్, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ లు, ఉద్యాణవన శాఖ, మున్సిపల్ శాఖకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధ్యం

**జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.**

**విత్తన ,వ్యాపార లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి**

**విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

**పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి**




**సంగారెడ్డి , జూన్ 20 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు సాధ్యమని ప్రావీణ్య జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటన లో సూచించారు.

వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున జిల్లాలోని రైతులు తమకు కావలసిన ఎరువులు విత్తనాలను విత్తన వ్యాపార లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు సర్టిఫైడ్, ట్రూత్ ఫుల్ లేబుల్ ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ప్యాకింగ్ పై , ప్యాకింగ్ తేది, గడువు మూసే తేదీ ,పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. పత్తి విత్తనాల గరిష్ట ధర జిల్లాలో రూ . 901 గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అంతకంటే ఎక్కువ డబ్బులు చెల్లించొద్దని అన్నారు. పెసర ,మినుము, కంది, సోయాబీన్, వరి విత్తనాలు కొనుగోలు చెల్లించరాదన్నారు. బట్ట సంచులతో గాని ,విడిగా విత్తనాలను గాని గ్రామాలలో పర్యటించే దళారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు విత్తనాలు విక్రయిస్తామంటే సంబంధిత మండల వ్యవసాయ అధికారులకు సంప్రదించాలన్నారు. లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదులను తీసుకొని జాగ్రత్తపరచాలన్నారు. విత్తన రసీదులను విత్తన సంచులను సంచులపై ఉన్న ట్రూత్ ఫుల్ లేబుల్ సర్టిఫైడ్ లేబుల్ లను పంట ముగిసే వరకు రైతులు జాగ్రత్తపరచాలని సూచించారు. విత్తనాలు ఎరుగుల కొనుగోలులో రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత మండలాల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ , వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులో ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించాలని ఈ సందర్భంగా రైతులకు కలెక్టర్ స్పష్టం చేశారు.

# మల్లన్న, కొండపొచమ్మ సాగర్ భూ నిర్వాసితుల లకు అర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలి

**మల్లన్న సాగర్ ముప్పు గ్రామాల కు చెందిన ఉపాధి హామీ కూలీలకు ఉపాధి చూపించాలని**

**జిల్లా ఇన్ చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్ విన్నపం**



**రాయపోల్ జూన్ 20 ప్రజా జ్యోతి** మల్లన్న సాగర్,కొండపొచమ్మ సాగర్ భూ నిర్వాసుతులకు ఉపాధి హమి పనులను అమలు చేయాలని, పెండింగ్ అర్ అండ్ అర్ ప్యాకేజి ని అందజేసి ఆత్మ హత్యలను ఆపాలని జిల్లా ఇన్ చార్జి మంత్రి ,రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,కల్పన,గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి దళిత బహుజన ఫ్రంట్ విన్నవించింది. శుక్రవారంనాడు ప్రజ్ఞాపూర్ హరిత హెూటల్ వద్ద మంత్రి వివేక్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి లు సన్మానించి వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, రాష్ట్ర కార్యదర్శి ఎగొండ స్వామి మాట్లాడుతూ జిల్లాలో ని గజ్వేల్, ములుగు మండలాలకు గత ప్రభుత్వ హయం లో బలవంతంగా తరలించబడ్డ మల్లన్న సాగర్, కొండపొచమ్మ సాగర్ భూ నిర్వాసితులకు పూర్తి స్థాయిలో భూ సేకరణ చట్టం 2013 ప్రకారం అర్ అండ్ ప్యాకేజీ, నష్టపరిహారం నిర్వాసితులలో నేటికి 600 మందికి అర్ అండ్ అర్ ప్యాకెజి అందలేదని. అధె విధంగా 800 మంది ఒంటరి స్త్రీల కు సైతం అర్ అండ్ అర్ ప్యాకేజి అందించలేదని. మరో 1000 మంది కి 400 ఎకారాలకు నష్టపరిహారం అందలేదని, 18 సంవత్సరాల నిండిన కొంతమంది వయొజనులకు సైతం అర్ అండ్ అర్ ప్యాకేజి అందలేదు. 1600 మంది నిర్వాసితులకు ప్లాట్లను అందజేస్తు సర్టిఫికేట్ లను ఇచ్చినప్పటికీ ప్లాట్ స్థలాలను చూపలేదన్నారు. ఉపాధిహమి పనులను చూపించాలి. మల్లన్న సాగర్ లోని 14 నిర్వాసిత కాలనిలైన ఎర్రవల్లి లో 629 , కుటుంబాలు,సింగారం లో 330 మంది ,లక్ష్మాపూర్ లో మంది,రాంపూర్ లో 110, మంది, వేములఘాట్ లో 610 కుటుంబాలు, పల్లెపహడ్ లో 468 కుటుంబాలకు ఉపాధి కూలీ కుటుంబాలకు జాబ్ కార్డులున్నప్పటికి గత అయిదు సంవత్సరాలుగా పనులు చూపించక పొవడంతో కూలీలు అర్ధాకలితో జీవిస్తున్నారని మంత్రి కి విన్నవించినట్లు డిబిఎఫ్ నేతలు శంకర్, ఎగొండ లు తెలిపారు. ఉపాధి హమి పనులను కల్పించి ఉపాధి హమి చట్టాన్ని పరిరక్షించాలని కోరారు. భూ నిర్వాసితు కాలనిలలో స్మశాన వాటికలు,కమ్యూనిటీ హల్ లు,పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు,గ్రామ పంచాయతి భవనసలు నిర్మించిన కనీస వసతులను కల్పించాలన్నారు. కొండపొచమ్మ సాగర్ మామిడ్యాల గ్రామం లో నష్టపరిహారం కు పాల్పడ్డాడని, అ కుటుంబాన్ని అదుకొవాలి.కనుక అందరికి నష్టపరిహారం అందజేయాలని కొరారు. ఇందిరమ్మ ఇంఢ్ల ఎస్సీ లబ్దిదారులకు అడ్వాన్స్ ఇవ్వాలి. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్న ఎస్సీ లబ్దిదారులకు అడ్వాన్స్ ఇవ్వాలని జిల్లా ఇన్ చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ కు డిబిఎఫ్ నేతలు శంకరగ, ఎగొండలు విన్న వించారు. పేదల ఇండ్ల సొంత ఇంటి కళ నేరవేర్చాలని కొరారు.గజ్వేల్ లో గత ప్రభుత్వం నిర్మించిన 1200 డబుల్ బెడ్ రూమ్ లకు లాటరీ ద్వారా ఎంపిక చెసిన లబ్దిదారులకు ఇండ్లను కేటాయించాలని విన్నవించారు.దాచారం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను అందజేయాలని కొరారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**వెల్దుర్తి,కుకునూరు ప్రధానోపాధ్యాయులు**

**సాంబయ్య, సీతారాం**



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 20** ప్రభుత్వ బడుల బలోపేతానికి సర్కార్ తీసుకున్న చర్యలు బడిబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందని వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, కుకునూర్ ప్రధానోపాధ్యాయులు సీతారాం అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వెల్దుర్తి మరియు కుకునూరు ఉన్నత పాఠశాలలో స్కూలు ప్రారంభమైన వారం రోజుల్లోనే వెల్దుర్తి ఉన్నత పాఠశాలకు ప్రైవేట్ స్కూల్ నుంచి 20 కొత్త అడ్మిషన్లు వచ్చినట్టు, అలాగే కుకునూరు ఉన్నత పాఠశాలకు 7 అడ్మిషన్ వచ్చాయన్నారు.పాఠశాలలు మళ్లీ పూర్వ వైభవం వైపు దూసుకెళ్తోందని, నాణ్యమైన విద్య అందిస్తున్నందునే తమ పాఠశాలలో పిల్లల్ని చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని వారు అన్నారు.అంకితభావం కలిగిన ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజల సహకారంతో పాఠశాలలు దూసుకెళ్తోందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## వెల్మకన్న పాఠశాలలో నూతన శౌచాలయాలు,



**శుద్ధినీటి యంత్రం ప్రారంభోత్సవం కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 20** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లో శుక్రవారం టీచ్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియ, పెగాసిస్టం సంస్థల ఉమ్మడి భాగస్వామ్యంతో పాఠశాల లో బాల బాలికలకు నూతన శౌచాలయాలు,నీటి శుద్ధి యంత్రం ఏర్పాటు చేయడం జరిగింది పాఠశాలలో తీవ్ర మౌలిక వసతుల లేమితో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది.ఈ క్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయుల చొరవతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ శౌచాలయాల నిర్మాణానికి ముందుకు వచ్చి నిర్మించడం జరిగింది.నేడు సంస్థ ప్రతినిధులు ధరణి సుయోధన్, షేక్ అయుమ్, జిల్లా విద్యాశాఖాధికారి రాధకిషన్, మండల విద్యాధికారి బాలరాజు . ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా దృక్పదమున్న వారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ముందుకు వచ్చి సహాయం చేస్తే ఎంతోమంది విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అలాగే మండల కేంద్రమైన కౌడిపల్లి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్బిఐ వారు సిఎస్ఆర్ నిధులతో రెండు టాయిలెట్లను నిర్మాణం చేపట్టడం జరిగింది ఈ టాయిలేట్లను గురువారం డీఈవో రాధా కిషన్ ,ఎంఈఓ బాలరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సాజిద్ అలీ ఓంప్రకాష్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆదేశాలున్న ఆటకెక్కిన చర్యలు






పై అధికారుల ఆదేశాలను పట్టించుకోం

అక్రమా నిర్మాణ ల కూల్చివేతకు ఆదేశాలు ఉన్న అమలు చేయని గ్రామస్థాయి అధికారి.

ఇంద్రేశంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై గ్రామ పంచాయతీ అధికారి అలసత్వ ధోరణి.

కోర్టుకు వెళ్లి స్టే లు తెచ్చుకోండి అంటూ బిల్డర్ ల కు ఉచిత సలహాలు

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (జూన్ 20)** ఇంద్రేశం గ్రామ పంచాయతీ పరిధి లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు జారీ చేసినప్పటికీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుభాష్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.రోజు వారిగా వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా ఈ నెల 13న సర్క్యులర్ జారీ చేశారు. ఈ ఉత్తర్వుల్లో గ్రామంలో జరుగుతున్న నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఈ ఆదేశాలను అమలు చేయకుండా, సంబంధిత నిర్మాణాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ, బిల్డర్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు ఫిర్యాదుదారుల ను పట్టించుకోకుండా, మరోవైపు బిల్డర్లతో సన్నిహితంగా మెలుగుతున్న గ్రామ కార్యదర్శిపై ప్రజా సంఘాలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. ఫిర్యాదులు పెరిగినా స్పందన శూన్యం? ఇప్పటికే జిల్లా పంచాయతీ అధికారికి పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందాయని, వాటిపై ఎటువంటి స్పందన లేకపోవడం గమనార్హం. చట్ట విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని పలు వీడియోలు, ఫొటోలు అధికారులకు పంపించినప్పటికీ, చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ అనుమతులేవీ లేకుండానే భారీ నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్డర్ల కు 'ఉచిత లీగల్ అడ్వైజర్'గా మారిన కార్యదర్శి? ఆదేశాల అమలులో అలసత్వం ప్రదర్శించడమే కాకుండా, "కోర్టుకు వెళ్లి స్టే లు తెచ్చుకోండి", "మీ పనుల్లో ఎవరూ ఆటంకం కలిగించలేరు" అనే ఉచిత సలహాలతో బిల్డర్లకు అండగా పంచాయతీ కార్యదర్శి నిలుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో, అక్రమాలు అరికట్టాల్సిన అధికారులే వాటికి మార్గం సుగమం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా అధికారుల నుంచి కఠిన చర్యలకై ఎదురుచూపులు? ఇంద్రేశంలో జరుగుతున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అదేశాలు ఇచ్చిన పంచాయతీ అధికారి సాయిబాబా తాను జారీ చేసిన ఆదేశాల అమలు పై పర్యవేక్షించకపోవడం, పంచాయతీ కార్యదర్శిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరిగిపోతుండటంతో ఇకపై జిల్లా కలెక్టర్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## భూభారతి రెవిన్యూ సదస్సులో భూ సమస్యలకు పరిష్కారం



తహసిల్దార్ చంద్రశేఖర రావు

**రాయపోల్ జూన్ 20 ప్రజా జ్యోతి.**ంభూ సమస్యలకు రెవెన్యూ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని దౌల్తాబాద్ మండల తాహసిల్దార్ చంద్రశేఖర రావు అన్నారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని మల్లేశం పల్లి గ్రామంలో భూ సమస్యలపై రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో గ్రామంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రైతులు భూ సమస్యలపై వివిధ రకాల భూ దరఖాస్తులను అందజేశారు. రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని ఆన్ లైన్లో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు వాటి వివరాలు నమోదులో ఎలాంటి తప్పిదం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించడం జరుగుతుందని తహసిల్దార్ చంద్రశేఖర రావు తెలిపారు. రెవిన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని సమస్యలను సాధ్యమైనంతవరకు పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు. భూభారతి చట్టంలో రైతుల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా జరిగిన భూభారతిలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్. ఉమ్మడి మండల సీనియర్ నాయకులు మల్లేశం పల్లి మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ మండల సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్. జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్. సౌజన్య. శ్రావణ్. గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లకు భూమి పూజ.

కల్హే ర్. ఎంపీడీవో రమేష్ బాబు...



**కల్హే ర్. 20.జూన్.ట ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ కాంగ్రెస్ పార్టీ. అధ్యక్షుడు బూర్గుల పోచయ్య తో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణఖేడ్ శాసన సభ సభ్యులు పి. సంజీవరెడ్డి గారి ఆదేశాలతో మండ లకేంద్రమైన కల్హేర్ గ్రామంలో శుక్రవారం నాడు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు బూర్గుల పోచయ్య మాట్లాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్పటికి బీద,బడుగు, బలహీన వర్గాలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీద వర్గాల అభివృద్దే ద్యేయంగా ముందుకు వెళ్తున్న దని అందులో భాగంగానే ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ చెపట్టిందని, అదేవిధంగా నిరు పేదలైన కుటుంబాలకు ఇళ్లు నిర్మాణంలో భాగంగా నేడు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ మండల కోప్షన్ మెంబర్ ఎండి సర్దార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, జి. దేవదాస్, మాజీ పి,ఎ, సి, ఎస్ ఛైర్మెన్ యం. వీర్ శెట్టి, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు పి. వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సయ్యద్ ఫయ్యూం, గ్రామ కార్య దర్శి కృష్ణ చారి, పిట్ల. శంకర్, వడ్ల అనిల్,గ్రామ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరుడి. రాఘవేందర్, అరిగే. నాగరాజ్, జి.రఘువీర్, పి.మహేశ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కేశి గౌండ , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన డిపో మేనేజర్ మల్లేశం



**కల్హే ర్ .20. జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ బస్సు డిపోలో ప్రయాణికుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ప్రతి రోజు తిరిగే ప్రయాణికులకు. ఆఫీస్ సూపర్డెంట్ లక్ష్మీ. నవ్య . ఘనంగా సన్మానించి గులాబీ పూలు అందజేశారు ఈ సందర్భంగా ప్రయాణికుల ఉద్దేశించి డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ప్రైవేట్ వానలు ప్రయాణించకూడదని ప్రమాదాలను కొని తెచ్చుకోకూడదని మల్లేశం తెలిపారు ఇందులో అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు కంట్రోలర్ రాములు మార్కెటింగ్ ఇంచార్జ్ పాండు. బస్సు పాస్ కౌంటర్ ఇన్చార్జి శివ శంకర్ కంప్యూటర్ ఆపరేటర్ డేవిడ్ కారుగో నారాయణ అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# భూమిలేని ప్రతి పేద కుటుంబానికీ రెండెకరాల భూమి పంచాలి






భూ భారతిలో అసైన్డ్ భూముల్ని చేర్చాలి
కార్పొరేట్లే మోడీ కుటుంబం...వాళ్ల లాభాలే ఆయన లక్ష్యం
దేశంలో సంపద సృష్టించే కార్మికులు, రైతుకూలీలకు బువ్వలేదు
దేశంలో పెరుగుతున్న పేదల ఆత్మహత్యలు
నాగిరెడ్డిపల్లిలో 70 ఎకరాలు ఆక్రమిస్తే కలెక్టర్‌కు పట్టదా
పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలివ్వాలి...అసైన్డ్ భూములు పంచాలి
వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

**సంగారెడ్డి , జూన్ 20 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**"దేశంలో 45 శాతానికి పైగా కుటుంబాలకు సెంటు భూమి కూడా లేదు. సంపద సృష్టించేది, ఆహార ధాన్యాలు పండిరచేది మాత్రం కార్మికులు, రైతు, కూలీలు. కానీ..! వాళ్లందరికీ తినేందుకు బువ్వలేదు. అందుకే ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 105వ స్థానంలో ఉంది. తెలంగాణలో పేదలకు నిలువ నీడలేదు. రైతు, కూలీలకు శ్రమకు తగ్గ ఫలితంరాదు. అయినా రేవంత్‌రెడ్డి మాత్రం తెలంగాణ ప్రపంచంతో పోటీ పడాలని, అందుకే అందాల పోటీలు పెట్టామని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతాడు. విశ్వ తానే విశ్వ గ్నురువునంటూ ప్రంపచానికి ప్రధాని మోడీ కీతాబిచ్చుకుంటాడని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డిలో పేదల ఇండ్లు, ఇళ్ల స్థలాలు, అసైన్డ్ భూముల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముందు స్థానిక పీఎస్ఆర్ గార్డెన్ నుండి భారీ ర్యాలీగా కలెక్టరేట్ వరకు వచ్చారు. అనంతరం జరిగిన ధర్నాలో బి.వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దేశంతో కాకుండా ప్రపంచంతోనే పోటీ పడేలా చేస్తామని, అందుకే అందాల పోటీలు నిర్వహించామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో 50 శాతం కుటుంబాలకు సెంటు భూమి కూడా లేదని, పేదల ఆదాయాలు తగ్గిపోవడం వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి పెరుగుతుందన్నారు. దేశంలో 40 కోట్ల ఎకరాల సాగు భూములు, తెలంగాణలో 1.5 కోటిన్నర ఎకరాల సాగు భూములున్నాయని, అందులో సగ్గ భాగ్గం 5 శాతంగా ఉన్న ధనవంతుల చేతుల్లోనే ఉన్నాయన్నారు. 50 శాతం కుటుంబాలకు సెంటు భూమికూడా లేనందున ప్రతి కుటుంబానికి 2 ఎకరాల చొప్పున సాగు భూముల్ని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ధరణి వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పిన ప్రభుత్వ నేతలు తాము తీసుకొచ్చే భూ భారతి ద్వారా భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని చెప్పారన్నారు. తీరా కేసీఆర్ మాదిరే భూ భారతిలో అసైన్డ్ భూముల సమస్యల్ని విస్మరించారన్నారు. పేదలకు పంపిణీ చేసిన 22 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల రికార్డులు బయటపడకుండా దాచేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతిలో అసైన్డ్ భూముల సమస్యల్ని పట్టించుకోవడంలేదన్నారు. అత్యధిక మంది సమస్యగా ఉన్న అసైన్డ్ భూముల్ని భూ భారతిలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. దేశాన్ని పాలిస్తున్న మోడీకి కుటుంబమంటూ లేదని, అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లే ఆయనకు ఉన్న కుటుంబమన్నారు. వాళ్ల కుటుంబ ప్రయోజనాలు తప్ప దేశ ప్రజలు పట్టడంలేదన్నారు. ప్రపంచ గ్నురువుగా కీతాబులిచ్చుకుంటూ దేశాలు తిరిగే ప్రధాన మంత్రి మోడీ పదేళ్ల పాలనలో ప్రజలకు తినేందుకు బువ్వలేని దుస్థితి నెలకొందన్నారు. ప్రపంచంలో మన జీడీపీ 4వ స్థానానికి చేరిందని గొప్పలు చెప్పడం వెనకాల అనేక సత్యాలు దాచబడుతున్నాయన్నారు. ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 105 వ స్థానంలో ఉందంటేనే దేశంలో ఆకలి బాధలేంటో అర్థమవుతున్నాయన్నారు. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఘననీయంగా పెరిగిన మాట నిజమే కానీ..! ఆ పంటల్ని పండిరచిన రైతులకు గిట్టుబాటు ధర దక్కట్లేదు, శ్రమించిన కూలీలకు భూమిపై హక్కులేదన్నారు. అసమానతల భారత దేశంలో సంపన్నుల సంపద పెరిగినంత మాత్రాన 70 కోట్ల మంది ప్రజలు ఆహార కొరతతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ భారతిలో పేదలకు న్యాయం జరగ్గట్లేదు ఆర్. వెంకట్రాములు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూ భారతి వల్ల పేదల భూ సమస్యలేమీ పరిష్కారం కావడంలేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నాలో మాట్లాడుతూ భూ భారతిలో అసైన్డ్ భూముల సమస్యల గ్నురించి పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్రంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయడం ద్వారా పని దినాలు, వేతనాలు పెంచాలని కోరారు. ప్రధాన మంత్రి అవాజ్‌యోజన పథకం ద్వారా పేదలకు ఇండ్లు కట్టిస్తున్నామని చెప్పుకునే ప్రధాని మోడీ తెలంగాణకు ఒక్క ఇల్లు కూడా ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. కేంద్రం రూ.10, రాష్ట్రం రూ.5 లక్షల కలిపి పేదల ఇండ్ల నిర్మాణం కోసం రూ.15 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పేదల భూ సమస్యలు పరిష్కరించాలి గొల్లపల్లి జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో పేదలు భూ సమస్యల్ని ఎదుర్కొంటున్నారని వాటిని భూ భారతిలో చేర్చి పరిష్కారం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. పేదలు గుడిసెలు వేసుకుంటే కేసులు పెట్టి జోళ్లో పెడుతున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు, ప్రభుత్వ భూముల్ని కబ్జా చేస్తున్న ధన వంతుల్ని మాత్రం పట్టించుకోవడంలేదన్నారు. కాసాలలో పేదలకు ఇళ్ల కోసం ఇచ్చిన భూముల్ని కొందరు కబ్జా చేశారన్నారు. కంది, ఉట్నూరు, హత్నూర, సదాశివపేట, సంగారెడ్డి, జహీరాబాద్ వంటి అనేక ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల స్థలాలిచ్చి పోజిషన్ చూపలేదన్నారు. వాటిని దొట్టిదారిన కొందరు కబ్జా చేస్తుంటే ప్రభుత్వ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదన్నారు. భూ సమస్యల్ని పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. లిహైకోర్టు తీర్పు పట్టని అధికారులు బి. రామచంద్రం' వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని 70 ఎకరాల భూములు పేదలకే చెందుతాయని రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇచ్చినా జిల్లా రెవెన్యూ అధికారులు అమలు చేయడంలేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. రామచంద్రం అన్నారు. 2017 నుండి తహసీల్దార్‌కు పిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. పేదలు భూముల కోసం న్యాయపోరాటం చేయగా 2024లో హైకోర్టు కోర్టు అట్టి భూములు పేదలకే చెందుతాయని తీర్పు ఇచ్చిందన్నారు. అట్టి తీర్పును అమలు చేయాలని కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీఓలకు పిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సింహులు.... జిల్లా అధ్యక్షులు చందర్ జిల్లా ఉపాధ్యక్షులు ఏసోబు సుజాత షబానా కుమార్ రాజు ప్రభాకర్ మొగులయ్య అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ మండల కేంద్రంలోని ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్



**రాయపోల్ జూన్ 19 ప్రజా జ్యోతి** రాబోయే ఎన్నికలలో దేశానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా పనిచేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేస్తామని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోకసభ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించిన కుటుంబం, ఇందిరమ్మ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని దేశ ప్రజల కష్టాలను తీర్చగలిగే ఒకే ఒక్క నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. రాబోయే ఎన్నికలలో రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొంగరి దయాకర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ జానీ గౌడ్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్, నాయకులు లక్ష్మారెడ్డి, గుండారం నర్సింలు, కృష్ణ యాదవ్,మన్నె నరేష్, పాపని ఆంజనేయులు, మల్లేశం, నిరుడి నరేష్, వినోద్ కుమార్, యాదగిరి, బొడ్డురాజు, ప్రభాకర్, నవీన్, వినయ్, ఎల్లం, బలయ్య, యాదగిరి, కొనింటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్....



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** రోజు రోజుకి సైబర్ క్రైమ్ నేరాలు పెరిగిపోతున్నాయి ఆ సైబర్ నేరాలను నియంత్రించేందుకు పోలీస్ శాఖ అనేక రకాల చర్యలను చేపడుతున్న క్రమంలో సైబర్ క్రైమ్ అవగాహన వాల్ పోస్టర్ను శుక్రవారం నాడు పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ లో జిల్లా డిఎస్పి ప్రసన్నకుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రదేశాలలో ఈ వాల్ పోస్టర్ ను అతికించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు. ఒకవేళ అలాంటి సంఘటనే జరిగితే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి, శంకరంపేట్ ఎస్సై ప్రవీణ్ రెడ్డి, అల్లాదుర్గం ఎస్సై శంకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# యోగమే జీవనవేదం గుప్త జ్ఞాన సమ్మేళనం సృష్టి రహస్యాలకు మూలం






,,, ఆత్మ మనసుల శరీరాల సంవేదం,,, విశ్వ జననానికి బ్రహ్మ జ్ఞానమే యోగం,,,, యోగుల పరమ రుషుల పరంపరయే యోగక్రియ,,, ఆది గురు పరమశివుని అతీంద్రి విద్య యోగ విద్య,,,, సర్వ ప్రాణుల విన్యాసమే 84 లక్షల యోగాసనాలు,,,, ప్రాణ విద్య కాయకల్ప సంపూర్ణ ఆయుష్,,,,,, ధ్యానం సర్వలోకాల ఆత్మప్రయాణం,,,,, సమాధి సర్వేశ్వరునితో సంకలనం,,, ఆచరిస్తే జనన మరణాల చక్రాల విముక్తి,,,, విస్మరిస్తే జన్మజన్మల పరంపరలు జీవుని కర్మ ఫలం,,, కుండలిని విన్యాసం మహాశక్తి అనుగ్రహం,,,,,, రామాయంపేట ప్రజాశక్తి జూన్ 20 విశ్వాని విశ్వసృష్టిని శాసించే బ్రహ్మ అనుసరించేదే యోగ విద్య ధ్యానంలోనే జీవుల నిర్యాణ జీవన జనన కారణాలను నిర్మించడం అదే యోగంలోని ఏడవ స్థానం ధ్యానం విశ్వాన్ని నిర్మించి వాటిని నడిపించే శక్తులను నిర్మించిన మహాశక్తి యోగవిద్య జీవన నిర్మాణ సాధనం ప్రతి ఒక్క దేవత సృష్టినిర్మాత స్థితికారకుడు లయ కారకుడు ప్రతిరోజు ఆచరించే ప్రతిక్షణం లీనమయ్యే విద్య యోగ విద్య యోగం లేకపోతే సృష్టి లేదు లయం లేదు స్థితి లేదు ఇది ప్రతి జీవన పరిణామానికి కారణమైంది ముద్రలు ఆసనాలు ప్రాణ విద్య ధ్యానము సమాధి అన్ని స్థితులకు కారణం యోగం యోగమే సృష్టి నిర్మాణం యోగమే అన్నిటికీ మూలమని వేదములు తెలుపుతున్నాయి కార్యనిర్వహణకు కావలసిన శక్తి అతీంద్రియ శక్తులు ఆత్మను అనుసంధానం చేస్తూ శక్తివంతం చేసే క్రియనే యోగ విద్య వేదాలకు మూలము పురాణాలకు సారాంశం అద్భుతాలకు అలవాలమైన యోగ విద్య మన కళ్ళ ముందు కనిపిస్తున్న నూతన పోకడల శక్తిలేని నిర్మాణం లేని నిరంతరం అజ్ఞానం అవిశ్వాసాలు కారణమైన కలియుగ పరిస్థితులను లోనై నేటి జీవన వ్యవస్థ అసలైన ఆత్మ విద్య అయిన ప్రాణ విద్య వైపు కొనసాగకుండా తన ఉనికిని కోల్పోతున్న వైనం మనకు కనిపిస్తూనే ఉంది చిన్నచిన్న కష్టాలకు నష్టాలకు మానసికంగా కృంగిపోయి జీవన వ్యవస్థను అస్తవ్యస్తం చేసుకుంటూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న యువతరం యోగాన్ని అవలంబిస్తూ శరీరంతో పాటు మనసు మనసుతో పాటు ఆత్మ తో పాటు పరమాత్మ సహజీవనం పొందవలసిన యోగ జీవనానికి దూరమవుతున్నాడు యోగ దర్శనం ఒక భారతదేశానికే కాకుండా విశ్వంలోని ప్రతి కణానికి నూతన మార్గాన్ని విపత్తుల నుండి బయటపడి ఆత్మశక్తి అనంతరాలుగా నిరంతర శక్తిగా ఎదిగే సోపానమని తెలుసుకోక పోవడం విచారకరం యోగమంటే అదేదో శారీరిక ఆరోగ్య విద్యనే కాకుండా మానసిక ఆత్మలను పునరుత్పత్తి చేసి నిరంతరం ఆ ప్రాణ శక్తి సూపర్ పవర్ తో అనుసంధానం అయ్యే క్రియని యోగ క్రియ శివుడు ఆది గురువుగా అమ్మవారికి తన నుండి ఉద్భవించిన భైరవ వీరభద్ర భద్రకాళిల వివరించిన విద్య అనంతరం వేద కాలం నుండి కూడా యోగవిద్యకు ప్రత్యేక స్థానం అందిస్తూ సనాతన వాంగ్మయం అనిస్రుతంగా ఉన్న దానిని వేద వ్యాసుడు వేదాలను సమీకరించిన అనంతరం పతంజలి మహర్షి వేద విద్యలను సమీకరించి 1 92 విశ్వానికి అందించాడు అది ఏడాదికి ఒక రోజు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా మాత్రమే మానవులు అనుకరిస్తూ వదిలివేయడం విచారకరం నిరంతరం జీవనక్రియకు ఆహారం నిద్ర లాంటివి విసర్జన కార్యక్రమాలు ఉంటేనే ఈ శరీరం అద్భుతంగా నిరంతరంగా పనిచేస్తుంది మరి వేద విద్య ప్రతిరోజు అభ్యాసిస్థని శరీరం కాయకల్ప వజ్రకరణఆత్మ ఆత్మ తత్వం లభిస్తుంది ఋషి పరంపరలో అనేక ఆసనాలను యోగ దర్శనంలో పొందుపరిచారు 84 లక్షల జీవుల అనుకరణను యోగంలో యోగాసనాలను అందించారు బహిర్గత యోగం ద్వారా శరీరం అనుకూలంగా మారిన దీనికంటకు కారణమైన మనసును వంచలేని జీవి పరాధితుడు అవుతాడు పంచంద్రియాలను కర్మేం చేయాలని కాలవ్యవస్థను తన ఆధీనంలో పెట్టుకున్న మనసు దానిని తనాదినంలోకి యోగి తీసుకున్నప్పుడే యోగం సప్లికృతం అవుతుంది అనంతరం ఆత్మవిద్య యోగ విద్యకు సమీకరణ జరిగినప్పుడు ఆత్మవిద్య సకలం అనుకరణ చేసి విశ్వంలో జరుగుతున్న కర్మ ఫలాలను కార్యక్రమాలను నిశితంగా పరిశీలిస్తూ తన వంతు కార్యక్రమాలను విశ్వానికి అందిస్తున్నది ఇదంతా కూడా యోగ విద్యతోనే సాధ్యం ఒక్కొక్క మహర్షి విశ్వానికి వచ్చిన ప్రతి కార్యక్రమానికి తన వంతు కార్యక్రమాన్ని అందించి ఈ విషయాన్ని కాపాడిన వైనాలు పురాణాల్లో తెలుపుతున్నారు. ఇక సామాన్యంగా యోగ విద్య 8 అంగాలుగా యమ నియమ ఆసనా ప్రాణామాయ ప్రత్యాయరా ధ్యాన సమాధి అనే విధంగా పతంజలి మహర్షి మూడు రకాల మనస్కస్కులకు అందించడం జరిగింది సాధనక్రియ సాత్వికులకు సమాధి క్రియా రజోగుణలకు విభూతులు తామస గుణాలకు అన్ని వర్గాలను యోగంలోకి అనుసంధానం చేశాడ మనం అనుకున్నట్టు కనిపించే శరీరం జరం మాత్రమే ఇందులో సప్తవర్ణాలు సప్త చక్రాలు విశ్వమంతా కూడా ఏదో ప్రతి శరీరంలో ప్రతి క్రియను నిర్వహిస్తుందని ఆత్మయోగులు మనకు వివరిస్తున్నారు 9 తొర్రల తోలితి తి కానీ ఆత్మ దీని ఉజ్వలన చేసి అంతరంంతరాలతో విశ్వంతరాలతో అనుసంధానం జరుగుతూనే ఉంటుంది దానికంతా కూడా యోగక్రియనే మూల కారణము మన శరీరంలోని ఒక్కొక్క జంక్షన్ వద్ద ఒక్కొక్క చక్రం జీవన విధానాన్ని ఉద్దీనం చేస్తున్నది మూలాధార చక్రం అమ్మవారి స్వరూపంలో జీవితాంతం నీకు అద్భుత శక్తిని ఇస్తున్నది స్వాదిస్తానం నీలోని అంతర్లీన మలినాలను తొలగిస్తూ పైపైకి దారి చూపిస్తున్నది మణిపూరక చక్రం రం శబ్దంతో నీలో ఉద్దిన జీర్ణ వ్యవస్థ శక్తులను వాటి నుండి అద్భుతమైన ఇంధన శక్తిని అందిస్తున్నది ఆనహత ఇది విశ్వంలోని అంతరంతరాలలోని మహామాయ శక్తులతో నీకు ప్రాణ శక్తిని ప్రాణవాయువును జీవ వాయువును అందిస్తున్నది వి శుద్ధి ఆకాశయానంలోని అనంతశక్తులతో నీళ్ల కల్మషాలను తొలగిస్తున్నది ఆజ్ఞా చక్రం ఇది సర్వేశ్వరుడుతో ఓంకార శబ్దంతో అనుసంధానం చేస్తూ నిన్ను ముందుకు నడిపిస్తున్నది సహస్రారం ఇది మన కపాలం మధ్యలో ఉన్న ఆర్థికమైన చిత్రస్థమైన చిన్న సూక్ష్మమైన కనిపించని రంధ్రంతో విశ్వంతో అనుసంధానమై నీవు నిద్రలో ఉన్నప్పుడు నీకు కావలసిన అనంతర శక్తిని అందిస్తున్నది యోగమంటే కనిపించే ఆసన శక్తి కాదు అంతర్లీనమైన అమ్మవారి ఈశ్వర త్రిమూర్తుల త్రికాల రుతువుల సంపూర్ణ శక్తి అని గ్రహించాలి భగవద్గీతలో గీతాచార్యుడు మానవుని జీవనానికి జీవ మనుగడకు యోగమే మూల కారణమని దాని అనుసరించడం దాని ద్వారా ఫలితాలు పొందడం నీ యొక్క స్వాతంత్రం అని తెలిపారు అందుకే అర్జునయో యోగివీక అప్పుడే నీవు చేసే యుద్ధం నిన్ను అంటదు ఇష్టం నిర్వహించిన పాతలో నీవు మాత్రమే ఉంటావని చెప్పడం జరిగింది అన్ని తానే యోగ పురుషుడిగా అన్నిటిని కారణం నేనే అని యోగాచార్యుడు చెప్పడం పట్ల యోగానికి ప్రచారాలు వివరాలు అవసరం లేదు అన్వేషించు వాటి ద్వారా నిరంతర శక్తులను ఆస్వాదించు అదే యోగం

## పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి.

మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి.

జిల్లా కలెక్టర్ కె హైమావతి.



**గజ్వేల్ :-జూన్ 20 ప్రజా జ్యోతి** గజ్వే పట్టణంలోని బింగి ఎల్లయ్య గార్డెన్స్ లో రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన మరియు గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగ గాజ్వేల్ శాశనసభ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఇందిరమ్మ గృహల 2 వ విడుత 2938 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరు ప్రొసీడింగ్స్ అందజేత. వారు మాట్లాడుతూ ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను అందించి పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారు పేద ప్రజల అభివృద్ధికి సీఎం కంకణం కట్టుకున్నారు కోవిడ్ సమయంలో వైద్యం కోసం ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. అంతకంటే ఎక్కువ ఖర్చు అయితే సీఎం రిలీఫ్ ఫండ్ రిలీప్ పండు ద్వారా ఇస్తున్నాము 900 కోట్ల రిలీఫ్ ఫండ్ ఇచ్చాము. గజ్వేల్ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తా. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ద్వారా లబ్ధి చేకూరుతుంది. మానిఫెస్టోలో లేలున్న 13 వేల కోట్ల తో సన్నబాయ్యం పంపిణీ చేస్తున్నాం.వర్షాకాలంలో పేద ప్రజలు ఇబ్బంది పడరాదని చౌక ధరల దుకాణాల ద్వారా ఒకే సారి 3 నెలల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాము.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైతు భరోసా సాయం వారం పది రోజుల్లో రైతులందరికీ ఖాతాలోకి వస్తుంది.సొంతం ఇల్లు ఉండాలనే పేద ప్రజల కోరిక మేరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా బీద ప్రజలకు సాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుంది.5 లక్షలతో 600 ఫీట్ల వరకు మాత్రమే ఇళ్ళు నిర్మించుకోవాలి.దరఖాస్తు చేసుకున్న అర్హులు అందరికీ రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుంది.విద్య, వైద్య, ఇండ్లు, ఇరిగేషన్, మౌలిక వసతులు కల్పన తదితర అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది.ఆర్థికంగా ప్రభుత్వానికి ఎంత ఇబ్బంది ఉన్న మెదక్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రిగా జిల్లా అభివృద్ధి చేస్తా.దాదాపు 3000 ఇండ్లు గజ్వె లో సాంక్షన్ చేసాము. 600 చదరపు ఫీట్ల కంటే ఎక్కువ కట్టుకోరాదు. 200 ఉచిత విద్యుత్ యూనిట్ల స్కీమ్ కింద రాని వారు అప్లయ్ చేసుకువాలి500 గ్యాస్ స్కీమ్ రాని అర్హత ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకోవాలి. జిల్లాలో సమస్యలుంటే సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా. జిల్లా కలెక్టర్ కే. హైమవతి కామెంట్స్ సొంత ఇంటిని కలిగి ఉండడం ప్రజలందరికీ కల ఆ కలను నెరవేరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజల పక్షాన ధన్యవాదాలు. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ఇండ్లను ఆరు నెలల పూర్తిచేసుకుని పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, గాజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, గాజ్వేల్ ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, వంటిమామిడి ఏఎంసి చైర్మన్ విజయ మోహన్, కుకునూరుపల్లి ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

ఈ నెల 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవం
విజయవంతం చేయాలి
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 20** ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియం నందు ఉదయం 7 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా ఉత్సవాల వేడుకలను నిర్వహించ నున్నట్లు గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో గల ఇందిరాగాంధీ స్టేడియం లో యోగా దినోత్సవం నిర్వహించు ప్రాంతాన్ని సంబంధిత యువజన క్రీడల నిర్వహణ అధికారి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీ య యోగా దినోత్సవం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించదానికి పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ కార్యాలయ అధికారులు,సిబ్బంది, జిల్లా సిబ్బంది మరియు ప్రజలు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రస్తుత జీవనశైలిలో ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ఆరోగ్యం మెరుగు పరచు కోవడానికి అలాగే చురుగ్గా ఉండడానికి యోగ మంచి సాధనమని.. అట్టి యోగ ఆసనాలను ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తారని....



తప్పక అందరూ ప్రతిరోజు ఆచరించాలని సూచించారు. ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, అన్ని గ్రామపంచాయతీలు, అంగన్వాడి కేంద్రాలు, స్కూళ్ల లో, కాలేజీలలో.. ఇలా జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరపాలని కలెక్టర్ కోరారు. ఈ యోగా ఉత్సవానికి హాజరయ్యే విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు యోగకి సౌకర్యవంతంగా ఉండే దుస్తులను ధరించి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ

-నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి
-మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి

**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 20** వెల్దుర్తి మండలంలోని మానేపల్లి,మంగల్పర్తి,యశ్వంతరావుపేట్,కుకునూర్ మరియు వెల్దుర్తి పట్టణం పరిధిలోని గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో మొత్తం 3500 ఇండ్లు ప్రతి ఒక్క ఇల్లు నిరుపేదలకు అర్హులైన లబ్ధిదారులకు కేటాయించామని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ఇంటి కలను



సాకారం చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సహకారంతోనే రెవెన్యూ సదస్సులు సజావుగా ముగిసాయి

తూప్రాన్ ఆర్డిఓ జయ
చంద్రారెడ్డి



**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 20** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు శుక్రవారంతో ముగిసాయని ఆర్డిఓ జయచంద్రా రెడ్డి అన్నారు. తూప్రాన్ డివిజన్ పరిధిలో భూ సమస్యలపై 8229 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు, వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అందరి భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని, సాదాబైనామా, పి ఓ టి దరఖాస్తులను ప్రభుత్వం ఇచ్చే సూచనల మేరకు పరిష్కరిస్తామన్నారు. దరఖాస్తు దారులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం భూ భారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ తీసుకొచ్చిందని అందరి భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ బృందం రెవెన్యూ సదస్సుల్లో క్రమం తప్పకుండా, ఎలాంటి సమస్యలు లేకుండా , ప్రశాంతంగా, టోకెన్ పద్ధతిలో పకడ్బందీగా నిర్వహించారని ప్రతినిత్యం సాయంత్రం వరకు గ్రామంలోనే ఉంటూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రైతులకు అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. ఇందుకు రైతులు, గ్రామ ప్రజలు సహకరించారని, వీరి సహకారంతోనే సదస్సులు సజావుగా, ప్రశాంతంగా ముగిసాయని ఆర్డీఓ జయ చంద్రారెడ్డి తెలిపారు.

## రామాయంపేటలో యోగా దినోత్సవం కార్యక్రమాలు,,,,



నెహ్రూ యువత కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక యువజ్యోతి యోగా విన్యాసాల కార్యక్రమం,,,,, బాలుర పాఠశాలలో యోగా కార్యక్రమం,,, రామాయంపేట ప్రజా జ్యోతి జూన్ 20 రామాయంపేట పట్టణంలో గత 30 సంవత్సరాలుగా యోగా కార్యక్రమాలు యోగాను అభ్యసించే అభ్యాసకులు జాతి అంతర్జాతీయ స్థానాల్లో అద్భుతంగా ప్రతిభ చూపి ప్రతి సంవత్సరం జరిగే ప్రపంచ యోగ దినోత్సవానికి నాంది పలుకుతున్నారు ఈ సంవత్సరం కూడా యోగ ప్రపంచ దినోత్సవం కార్యక్రమంలో స్థానిక యువజ్యోతి గత 40 సంవత్సరాలుగా యోగ ప్రచారంతో పాటు అనేకమంది విద్యార్థులకు పాఠశాలల్లో యోగాను ప్రచారం చేయడంతో పాటు ర్యాలీలు తీయడం దాని ద్వారా యోగ అని తెలియజేయడం జరిగింది అందులోని భాగంగా నేడు జరిగే యోగా దినోత్సవ కార్యక్రమంలో యువజన ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ పాఠశాలలో యోగాసనాల ప్రదర్శన కొనసాగుతుందని యోగ అభ్యాసకులు సత్యనారాయణ తెలిపారు ఇందులో భాగంగా గత వారం రోజులుగా చిత్తారమ్మ గుడి వేద అభ్యాస విద్యార్థులకు ఆల్ఫాబెట్స్ పాఠశాల విద్యార్థులకు యోగా సాధనాలు నేర్పుతున్నట్లు అని చెప్పారు శనివారం మంకాలమ్మ గుడి వద్ద ఆల్ఫాబెట్స్ విద్యార్థుల చేత యోగా దర్శన కార్యక్రమం ఆయన తెలిపారు

## భాజపా నాయకుల రాస్తారోకో



**నర్సాపూర్(ప్రజాజ్యోతి)నర్సాపూర్-గుమ్మడిదల** జాతీయ రహదారి (765)డి పై భాజపా నాయకులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. మండలంలోని కొండాపూర్, మద్దూర్, నత్నయపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు అడుగడుగున గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారైంది. రోడ్డు వేయించాలని అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన చర్యలు తీసుకోవడంలో శూన్యం వహించారని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్ గౌడ్,మండల అధ్యక్షుడు నాగేష్, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్,రామ్ రెడ్డి, సంఘసాని రాజు, మహేష్, హరి, మహేష్, దర్శన్, కుమ్మరి శెటయ్య, ప్రవీణ్, నవీన్, కృష్ణ, మల్లేష్, ఆంజనేయులు, రాజేష్, ఎల్లం, రాజు, నరేందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో స్థానిక సందడి

ఎన్నికల్లో పోటీకి ఆశావహుల సిద్ధం
కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నేతలు పోటీకి సై
మద్దతు కూడగట్టుకోవడానికి ప్రయత్నాలు
ఓటర్లను మచ్చిక చేసేందుకు విందులు షురు

**జగదేవపూర్: జూన్ 20(ప్రజాజ్యోతి)** జిల్లాలో పల్లెల్లో మళ్లీ స్థానిక సందడి మొదలైంది. ఈ నెలఖరు లోపు స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత వస్తుందని ప్రభుత్వం ప్రకటనతో పార్టీల క్యాడర్ లో జోష్ పెరిగింది. స్థానిక సంస్థలో పోటీ చేసేందుకు ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు కూడా పోటీపడుతున్నారు. అధికార కాంగ్రెస్ నుంచి కాకుండా బిజెపి, బిఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. మొదట ఎన్నిక నిర్వహించిన గ్రామాల్లో పోరుకు సన్నద్ధమవుతున్నారు. సర్పంచ్ నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ వరకు పోటీ చేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. గ్రామపంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ లో పదవి కాలమైపోయి సంవత్సరన్నర అవుతుండడంతో మళ్లీ పట్టు సాధించేందుకు ఇప్పటికే పని చేసిన మాజీలతో పాటు కొత్తరకం నేతలు ముందుకు వస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ దఫా త్రిముఖ పోటీకి సన్నద్ధమవుతున్నారు. గతంతో పోలిస్తే ఈ దఫా అన్ని స్థాయిలో గట్టి పోటీని ఇచ్చే విధంగా మూడు పార్టీల నేతలు సిద్ధమవుతున్నారు. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు సిద్ధమవుతుంది. గ్రామపంచాయతీలు మండల పరిషత్తులు జిల్లా పరిషత్తులు ఎన్నికలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తుంది. గ్రామ పంచాయతీల పదవీకాలం పూర్తయి సంవత్సరన్నర అవుతుంది. జిల్లాల్లో గతంలో గ్రామపంచాయతీ ఎన్నికలు 2019 జనవరిలో జరిగాయి. అన్ని గ్రామ పంచాయతీలో సర్పంచ్ లు వార్డు సభ్యులు ఫిబ్రవరి 2న పదవి చేపట్టారు. జిల్లాలోని 499 గ్రామపంచాయతీలో సర్పంచులు అప్పుడు కొలువుదిరారు. వారితోపాటు వార్డు సభ్యులు కూడా ఎంపికయ్యారు. సర్పంచులు పదవి కాలం ఫిబ్రవరి 1 2024 లో పూర్తయింది. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతుంది. అప్పటి నుంచి గ్రామపంచాయతీ పల్లెల్లో ఎన్నికలు నిర్వహిస్తారని సర్పంచులతో పాటు వార్డు వార్డులకు ఎంపిక కావచ్చని ఎక్కువ మంది ప్రయత్నాల్లో ఉన్నారు. ప్రత్యేక



అధికారుల పాలనల్లో కొనసాగుతున్న గ్రామపంచాయతీలు ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆధారంగా ఎన్నికలు జరగనున్నాయి. జిల్లాల్లో గ్రామ పంచాయతీలతో పాటు మండల పరిషత్ కు, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను కూడా నిర్వహించనున్నారు. ఎంపీటీసీగా పాటు జెడ్పిటిసి ఎన్నికల నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాల్లో మొత్తం 25 మండలాలు ఉండగా ఉన్నాయి. పల్లెల్లో రాజకీయ వేడి.. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో ఎన్నికలు నిర్వహిస్తున్నామని ప్రకటనలు నేపథ్యంలో పల్లెల్లో మళ్ళీ రాజకీయ సందడి మొదలైంది. ఈ దఫా ఎలాగైనా ఎన్నికల నిర్వహించడంపై అన్ని పార్టీల నేతలు సిద్ధమవుతున్నారు. మొదట ఎన్నికల నిర్వహించిన పోటీ చేసేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు ముందుగా ఎన్నికల నిర్వహిస్తే ఈ దఫా అధికార కాంగ్రెస్ బిజెపి, బిఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు నేతలు సన్నద్ధమవుతున్నారు. జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ,హుస్నాబాద్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచి మంత్రిగా ఉన్నారు. కాగా స్థానిక ఎన్నికల్లో జడ్పీ చైర్మన్ పదవిని ఎలాగైనా సొంతం చేసుకోవాలన్న ఆలోచనలో బిఆర్ఎస్ నేతలు ప్రణాళిక కసరతుబరణ రూపొందిస్తున్నారు. అలాగే అధికార పార్టీ కాంగ్రెస్ నేతలు కూడా సిద్దిపేట చైర్ పర్సన్ పై కన్నేశారు. ఎలాగైనా లోకల్ ఎన్నికలలో జడ్పీ చైర్ పర్సన్ పదవిని దక్కించుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే ఆశావహులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. గ్రామాల్లో ఆశావహులు ఓటర్లను మచ్చిక చేసుకునే పనుల్లో నిమగ్నమయ్యారు.

# మహిళల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

సావిత్రి భాయి స్ఫూర్తితో మహిళలు ఎదగాలి
అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వినయకళ

రాయపోల్ జూన్ 20 ప్రజా జ్యోతి :విద్య అభ్యసించి మహిళలు జ్ఞానవంతులుగా మారడం ద్వారా దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వినయ కళ పేర్కొన్నారు. మిట్టపల్లి సోషల్ వెల్ఫేర్ డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో అడ్మిషన్ ప్రక్రియపై లింగారెడ్డి పల్లి,రేణుక నగర్, ఇందిరమ్మ కాలనీ ప్రాంతాల్లో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మహిళలు మారాలని పేర్కొన్నారు. ఆధునిక కాలంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే మహిళలు ఉన్నత విద్యను తప్పనిసరిగా అభ్యసి చాలని కోరారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి బాలికల విద్యకు ప్రోత్సాహం అందిస్తుందని, ఉచిత వసతి, ఉచిత విద్య, ఉచిత నాణ్యమైన భోజనం అందిస్తుందని తెలిపారు. ఉన్నత విద్య అభ్యసించడం వల్ల ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. సావిత్రి భాయి స్ఫూర్తితో మహిళలు విద్యా అవకాశాలు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటర్



పూర్తి చేసి వివిధ కారణాలతో చదువు మానేసిన వారు నేటికీ సమాజంలో కనబడుతున్నారని, అలాంటి వారికి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల చక్కని వరంలా ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఈ కాలంలో డాక్టర్ రమాదేవి, బి ఆర్ ఎస్ వి పట్టణ కార్యదర్శి మెరుగు మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాత్మను తెలుసుకో పరమాత్మను చేరుకో

శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి



**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 20:** అంతరాత్మ చెప్పేమాట వింటే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. మరియు ఏది తప్పు ఏది ఒప్పు అని తెలుసుకోవచ్చని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి సెలవిచ్చారు. శుక్రవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం శివాలయం ఆశ్రమంలో అనుగ్రహ భాషణం చేశారు. అంతరాత్మని జయించడం అంటే, దాని మాట వినకుండా, దానిని కాదని, మనస్సు చెప్పినట్లు చేయడం ఇది ఆత్మలో ఒక భాగం, అది మనకు మనస్సు మరియు శరీరం ద్వారా మార్గనిర్దేశం చేస్తుందని స్పష్టం చేశారు. దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని స్వామి భక్తులకు సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో జాలకంటి సంగమేశ్వర్, వడ్ల ప్రభాకర్, నాగేందర్,అశోక్ , పాండు రంగచారి, గంగసాని రాజిరెడ్డి, అశోక్, బొజ్జ వెంకటరమణ, దశరథ, చిన్న రాములు, అశోక్, రితిన్, విఠల్ సంతోష్, బొజ్జ వీరేశం, చెన్నయ్య, ఆనంద్, నర్సిములు, సంతోష్, రామానుజం, మల్లయ్య, పోచయ్య, నారాయణ, సిద్ధిరాములు, సిద్ధయ్య, బూదయ్య, వీర స్వామి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భాజపా నాయకుల రాస్తారోకో



**నర్సాపూర్(ప్రజాజ్యోతి)నర్సాపూర్- గుమ్మడిదల జాతీయ** రహదారి (765)డి పై భాజపా నాయకులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. మండలంలోని కొండాపూర్, మద్దూర్, నత్నయపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు అడుగడుగున గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారైంది. రోడ్డు వేయించాలని అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన చర్యలు తీసుకోవడంలో శూన్యం వహించారని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్ గౌడ్, మండల అధ్యక్షుడు నాగేష్, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, రామ్ రెడ్డి, సంఘసాని రాజు, మహేష్, హరి, మహేష్, దర్శన్, కుమ్మరి శెటయ్య, ప్రవీణ్, నవీన్, కృష్ణ, మల్లేష్, ఆంజనేయులు, రాజేష్, ఎల్లం, రాజు, నరేందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి జీవితాలు నాశనం చేసుకోవద్దు

**ఎవరైనా వేధిస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలి**

**హుస్నాబాద్ ఏఎస్ఐ మల్లేశం**




**హుస్నాబాద్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని హుస్నాబాద్ ఏఎస్ఐ మల్లేశం అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి షీటీం బృందంతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మల్లేశం మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మికుల పనిచేసే చోట వేధింపులు, గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు, మైనర్ డ్రైవింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎవరన్నా అవహేళన చేసినట్లు మాట్లాడినా అసభ్యకరంగా మాట్లాడిన ఇలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ వేణుకుమార్, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గానికి అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు

**హర్షం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**ఏటిసి ఏర్పాటుకు కృషి చేసిన**

**మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపిన ప్రజలు**




**హుస్నాబాద్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** నియోజకవర్గ హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి కి ఏటీసీ మంజూరు కావడం పట్ల రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ కి ఏటీసీ సెంటర్ తీసుకొచ్చేందుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు తోటపల్లి గ్రామ ప్రజలు, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏఎంసి వైస్ చైర్మన్ బంక చందు కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక ఉపాధి శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖ టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో భాగస్వామ్యంలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 46 అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ల (ఏటిసి) స్థాపనకు పరిపాలనా అనుమతి ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. మొత్తం 65 ఏటీసీలకు ఇప్పటికే పరిపాలనా అనుమతి లభించింది. రాష్ట్రంలోని ఇప్పటికే ఉన్న 65 ప్రభుత్వ ఐటిఐ ఎస్ లో ఎన్విడిటి అనుమతించబడిన ఇండస్ట్రీ 4.0 ట్రేడ్స్ ఆధారంగా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల స్థాపనకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంలో అనుమతి ఇవ్వడం జరిగింది.. ఇప్పటికే జారీ చేసిన నాలుగు ఏటీసీలకు సంబంధించిన జిఓలను (జి.ఓ. 2 నుండి 5 వరకు) కలిపి మొత్తం 46 ఏటీసీలకు స్థాపనకు ప్రభుత్వం ఒకే ఉత్తర్వులను జారీ చేసింది. ఈ 46 ఏటీసీల కోసం మొత్తం వ్యయం 2076.90 కోట్లు. ఇందులో టిటిఎల్ వాటా1426.46 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం వాటా 650.44 కోట్లు ఉంటుంది. ఒక్కో ఏటిసి కు సగటున 45.15 కోట్లు ఖర్చు అవుతుందని వెల్లడించారు

# అంగడిలో మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కరువు

**అంగడి ఎక్కువ రేట్ల వసూళ్ల పై చర్యలు లేవా**

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి**



**హుస్నాబాద్, జూన్ 20 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణం ప్రతి శుక్రవారం నిర్వహించే అంగడి లో మునిసిపల్ అధికారులు నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ అంగడికీ వచ్చే రైతులు, చిన్న చిన్న వ్యాపారుల దగ్గర వసూలు చేస్తూ జేబులు నింపుకుట్టున్న మున్సిపల్ అధికారులకు పూర్తిగా పట్టింపు లేదని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి ఆరోపించారు..అంగడిలో మున్సిపల్ నిబంధనలు పాటించని టెండర్ దారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అంగడి నడుస్తున్న రోజున కనీసం మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ లేకుండా పోయిందని అంగడిలో నిలుస్తుందాం అంటే నిలువునా నీడ లేదని, నీటి, కనీస సౌకర్యాలు కల్పించే స్థితిలో లేరన్నారు. లక్షల రూపాయలు అంగడి ద్వారా మున్సిపల్ కు ఆదాయం వస్తుంటే అంగడికీ వచ్చే రైతులు, చిన్న వ్యాపారులను పట్టించుకోకపోడం మంచిది కాదని పేర్కొన్నారు. అంగడిలో జరుగుతున్న అక్రమ వసూళ్ల వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పై అధికారులకు పిర్యాదు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల వికాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు



**జగదేవపూర్: జూన్ 20 (ప్రజాజ్యోతి)** ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు విడతల వారీగా వస్తాయని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కరుణాకర్ పేర్కొన్నారు. శుక్రవారం పిటివెంకటాపూర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రజ్ఞాపూర్ లో మంత్రి వివేక్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు. అనంతరం వారికి ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో రాంప్రసాద్, కార్యదర్శి మహిపాల్ తో కలిసి లబ్ధిదారులకు నియమాక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే పేదల సంక్షేమం అని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ తో సాధ్యమని వివరించారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు విడతల వారీగా అందించడం జరుగుతుందని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని కోరారు.

# మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందా సత్తయ్య



**తొగుట జూన్ 20 (ప్రజా జ్యోతి ):** శుక్రవారం రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డిని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందా సత్తయ్య దుబ్బాక లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రిని కలిసి మండలంలోని పలు గ్రామాల్లోని సమస్యలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజగామా కిష్టయ్య, ఎనుముల స్వామి విజయ్.పాల్గొన్నారు

# హైదరాబాద్ నగరంలో మరో ఫ్లై ఓవర్.

**హైదరాబాద్ :** హైదరాబాద్ ట్రాఫిక్‌కి గుడ్‌బై చెప్పే రోజులు దగ్గరపడుతున్నాయి. ఒకేసారి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచే ఫ్లైఓవర్‌లు, ర్యాంప్‌లు, అండర్‌పాస్‌లు హైదరాబాద్ నగర రూపాన్ని మార్చేస్తున్నాయి. తాజాగా, కొండాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు వెళ్లే మార్గంలో 'శిల్పా లేఅవుట్ ఫేజ్-2 ఫ్లైఓవర్' నిర్మాణం పూర్తి కావచ్చింది. ఈ నెల 28వ తేదీన ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ప్రస్తుత నగర పరిస్థితుల్లో ఇది చాలా మంచి వార్తగా నగరవాసులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులకు ఇది సాఫ్ట్‌వేర్ కారిడార్‌లో బిగ్ రిలీఫ్‌గా మారనుంది. ఈ ఫ్లైఓవర్‌కు మాజీ మంత్రి, ప్రజాకవి, మాస్ నాయకుడిగా గుర్తింపు పొందిన పి. జనార్దన్ రెడ్డి (పీజేఆర్) పేరు పెట్టడం మరో విశేషం.